

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 26, జూన్ 2025 పేజీలు - 8


## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కుంభం



**భువనగిరి జిల్లా బ్యూరో**

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హైదరాబాద్‌లోని జలసౌదాలో ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి భువనగిరి నియోజకవర్గంలోని బీబీనగర్, భువనగిరి మండలాలకు సంబంధించిన బోల్లేపల్లి కాలువ, వలిగొండ మండలానికి సంబంధించిన బీమలింగం కాలువ, పోచంపల్లి మండలానికి సంబంధించిన అలీనగర్ కాలువల మరమ్మత్తులకు 30కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. చిన్నేరు వాగుపై ఉన్న మాదారం, వడపర్తి, అనాజీపురం, బోల్లేపల్లి వద్ద చెక్ డ్యాముల నిర్మాణం కోసం 25 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరారు.మూసీ వాగుకు సంబంధించిన అన్ని ఫీడర్ కాలువల యందు గుర్రుపు డెక్క ఆకు తొలగించుటకు, నిర్వాహణకు ప్రతీ సంవత్సరం 1కోటి 20లక్షల బడ్జెట్ కేటాయించాలని కోరారు.

## పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

వివరాలు 8లో

# కిడ్నీ రాకెట్ అంతర్ రాష్ట్ర ముఠా ఆట కట్టించిన కోదాడ పోలీసులు

- కోదాడకు చెందిన ఒక బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన పోలీసులు
- 10మందితో విజయవాడ కేంద్రంగా సాగుతున్న దందా
- ఆరుగురు ముఠా సభ్యులను పట్టుకున్న పోలీసులు
- పరారీలో మరో నలుగురు
- ముఠా సభ్యులంతా ఆంధ్ర రాష్ట్రానికి చెందినవారే
- డయాలసిస్ రోగులే లక్ష్యంగా ముఠా దందా
- వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి.



పట్టుబడ్డ కిడ్నీ రాకెట్ ముఠా సభ్యులు

కోదాడ, మేజర్‌న్యూస్ : అంతర్రాష్ట్ర కిడ్నీ రాకెట్ ముఠాను కోదాడ పోలీసులు పట్టుకున్నారు. ముఠాతో మోసపోయిన కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కిడ్నీ రోగి నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఐ శంకర్ నాయక్ సిబ్బందితో విచారణ చేసి అత్యంత చాకచక్యంగా 10 మంది సభ్యులు ఉన్న ముఠాలో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ శ్రీధర్ రెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన పదిమంది కలిసి ఒక ముఠాగా ఏర్పడి విజయవాడలోని కిడ్నీ డయాలసిస్ సెంటర్ల వద్ద కిడ్నీ వ్యాధిగ్రస్తులను లక్ష్యంగా చేసుకొని కిడ్నీ మార్పిడిలు చేయిస్తామని నమ్మించి దారుణానికి పాల్పడుతున్నట్లు తెలిపారు. చికిత్సకు అవసరమైన అనుమతులు ధృవీకరణలు రక్తన మూలాలు అన్ని ఫోర్జరీ సంతకాలతో సిద్ధం చేసి బాధితులను, దాతలను ఏర్పాటు చేసి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. డబ్బులు ఇచ్చిన బాధితులకు ఆపరేషన్ సమయం దగ్గర పడుతుండడంతో ముఠా సభ్యులు వారిని వదిలేసి తప్పించుకొని తిరుగుతున్నట్లు తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్‌లో కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి ఈ ముఠా సభ్యుల మోసానికి గురై 22 లక్షల రూపాయలు కోల్పోయినట్లు తెలిపారు. అతను ఇచ్చిన మిగతా 7లో

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### - కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి జిల్లా బ్యూరో**

మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం మినీ మీటింగ్‌హాల్‌లో కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఎవరు కూడా పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని హితవు పలికారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని స్కూళ్ళు, కాలేజీలలో ప్రదర్శించాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేయాలన్నారు. గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ఫ్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం మిగతా 7లో

# విద్యార్థులకి మెరుగైన విద్య బోధించాలి..

### ప్రతి పాఠశాలలో 60 రోజుల కార్యాచరణ తప్పక అమలు చేయాలి : జిల్లా కలెక్టర్





సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, తహశీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జడ్‌పిహెచ్‌ఎస్‌లోని పదవ తరగతి గదిలో జరుగుతున్న గణితం క్లాస్‌ని, 9వ తరగతిలో జరుగుతున్న బేస్‌లైన్ టెస్ట్‌లను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. 60 రోజుల కార్యాచరణ ప్రతి పాఠశాలలో అమలు చేసి ఆగష్టు 15 నాటికి జిల్లాలో తెలుగు చదవటం, రాయటం రాని వారు ఉండవద్దని తెలిపారు. బుక్ డిపో, కంప్యూటర్ ల్యాబ్ పరిశీలించారు. కంప్యూటర్‌లకు టేబుల్స్ లేవని ఉపాధ్యాయులు మిగతా 7లో

సూర్య



# రేషన్ డీలర్ల నియామక పరీక్ష నిర్వహణ నామమాత్రమే అని సందేహం

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇటీవల కాలంలో నిర్వహించబడిన రేషన్ డీలర్ల నియామకం పరీక్ష నిర్వహణ తూ తూ మంత్రంగా నామమాత్రంగానే జరిగిందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ సందేహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసి కొంతకాలం గడిచిన తర్వాత నిర్వహించిన పరీక్షా ఫలితాలు తెలపకపోవడం అనుమానం కలుగుతుంది అన్నారు. కొద్దిమందికి మాత్రమే అధికారుల నుంచి రేషన్ షాప్ డీలర్లుగా నియామక అయ్యారని సమాచారం అందినట్లు జరుగుతున్న ప్రచారంలో నిజా నిజాలు తేల్చి అందరి సమక్షంలో ఫలితాలు విడుదల చేసి నిజమైన అర్హులను నియమించాలని కోరారు. ఇప్పటికే కొందరు రేషన్ షాప్ డీలర్లు అయ్యుండి కూడా బినామీల పేరుతో మరొక షాపు డీలర్‌గా అవకాశం దక్కించుకోవాలని రాజకీయ నాయకుల అండదండలతో పైరవీలు చేయించుకుంటున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ప్రభుత్వ అధికారులు ఇటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించి నిజమైన అర్హులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, నియోజకవర్గ నాయకులు గునగంటి నాగరాజు, యువజన నాయకులు ఆవుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



కోదాడ, మేజర్‌న్యూస్ : యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా కోదాడ పట్టణ పోలీస్ అధ్వర్యంలో స్థానిక సిసి రెడ్డి పాఠశాలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నివారణ పై పెయింటింగ్, డ్రాయింగ్ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శంకర్ నాయక్ మాట్లాడుతూ డ్రగ్ రహిత సమాజం మన అందరి బాధ్యత అని తెలిపినారు. డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడంలో నేటి విద్యార్థులు ప్రధాన భూమిక పోషించాలని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుదీర్, పాఠశాల యాజమాన్యం విద్యార్థులు ఉన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

### - డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి - టోల్ ఫ్రీ నెంబర్ 1908 - నాంపల్లి సీఐ రాజు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని నాంపల్లి సిఐ రాజు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా చింతపల్లి మోడల్ పాఠశాలలో నాంపల్లి సిఐ రాజు, చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిఐ రాజు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ కాలనీ, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వివరణ గోప్యంగా ఉంచబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. నాంపల్లి సీఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# మాదకద్రవ్యాలు ప్రమాదకరం భవిష్యత్తు నాశనం

### పెన్‌పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ

### డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మాదకద్రవ్యాలు చాలా ప్రమాదకరమైనవి అని వీటివల్ల అనారోగ్యం ఏర్పడి భవిష్యత్తు నాశనం అవుతుందని పెన్‌పహాడ్ ఎస్ఐ గోపి కృష్ణ తెలిపారు. మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామం జిల్లా పరిషత్ పాఠశాల నందు విద్యార్థులకు డ్రగ్స్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల ఏర్పడే అనర్థాలు దుష్ప్రభావాల గురించి తోటి స్నేహితులకు, పిల్లలకు దీనిపై జాగృతం చేయాలి, విద్యార్థులు మంచి లక్ష్యాలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఎవరైనా డ్రగ్స్ అలవాటు ఉన్న వారి గురించి సమాచారం పోలీసులకు తెలియజేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో భవాని మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భవాని మాత ఫౌండేషన్ చైర్మన్ గాయం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలకు విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడానికి ఈ యొక్క ఫౌండేషన్ నిర్మించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తాడూరి లింగయ్య, గుండు లింగయ్య, చేవుగాని అంజయ్య, చింతకాయల నరేష్, కరుణాకర్, గుండు నరేష్, భార్గవా చారి, సాలం అంజయ్య, శ్రీశాంత్, పొడిశెట్టి ధనమూర్తి, సందీప్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అంగన్‌వాడి టీచర్ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఎంతో కాలనీ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. బుధవారం మధ్యాహ్న భోజన కార్మికులతో జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మండల విద్యాధికారి నకరికంటి రవికి సమ్మె నోటీసును ఇస్తూ ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వంట గ్యాస్ షెడ్యూ లు సామాగ్రిని నిత్యవసర సరుకులను ప్రభుత్వమే అందించాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. బారిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని వంట కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని అనేక సమస్యలతో జులై 9న జరగబోయే సార్వత్రిక సమ్మెను మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షులు రాలు నీలకంఠం సరస్వతి, శ్రావణి, సరిత, రాజ్యం లక్ష్మి, ప్రమీల, గోవిందమ్మ, ఆదెమ్మ వెంకటమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పలువురు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రానికి చెందిన రేపాక వెంకమ్మ ఇటీవల మరణించడం జరిగింది. బుధవారం "గుర్రంపోడ్ మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్ వారి నివాసానికి చేరుకొని వెంకమ్మ చిత్రపటానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులు వారి కుమారులు రేపాక సైదులు, రేపాక నాగయ్య, రేపాక లింగయ్యలను పరామర్శించి మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రావులపాటి భాస్కర్, స్థానిక ఉప సర్పంచ్ పగిల్ల లాలయ్య, చేపూర్ మాజీ సర్పంచ్ కట్టెబోయిన విజయ్ కుమార్, రావుల సైదులు గౌడ్, మేడి వెంకన్న, రేపాక సైదులు, రేపాక చెన్నకేశవులు, కొమ్ము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రేపాక వెంకటమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం





జరిగింది. బుధవారం ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు, మండల సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, కామల రాములు, బైరీ బలరాం, నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ సల్వది నగేష్, షేక్ సిరాజు, మర్ల రమేష్, వనమల మహేందర్, దోటి గణేష్, కుందరపు యాదగిరి, ఆవుల కుమార్, చింత రెడ్డి రవీందర్ రెడ్డి, టోనీ, బొమ్ము ఆంజనేయులు, పోలెపల్లి యాదయ్య, దోటి భూషాలు, దోటి రవి, మేడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ఒకరికి జైలు శిక్ష

కోదాడ, మేజర్‌న్యూస్ : తాను తీసుకున్న అప్పు కింద చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ఒకరికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ కోదాడ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తీర్పు వెలువరించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోదాడ కు చెందిన శ్రీరామ్ కృష్ణ అనే వ్యక్తి నుండి ఉల్లెందుల శంకర్ అనే వ్యక్తి తన అవసరాల నిమిత్తం డబ్బు అప్పుగా తీసుకున్నాడు. ఆ అప్పు తిరిగి చెల్లించాలని కృష్ణ కోరగా పట్టించుకొని శంకర్ చివరకు 3లక్షల 50 వేల రూపాయలకు చెక్కు ఇచ్చాడు. ఆ చెక్కు బ్యాంక్‌లో చెల్లకకపోవడం తో కృష్ణ కోర్టు ను ఆశ్రయించాడు. ఈ కేసును విచారించిన ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.భవ్య బుధవారం తీర్పు వెలువరించారు. ఇచ్చిన చెక్కు తాలూకా 3లక్షల 50 వేలు కృష్ణ కు ఇవ్వాలని, చెల్లని చెక్కు ఇచ్చినందుకు 6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో కృష్ణ తరుపున సీనియర్ న్యాయవాది దేవబత్తిని నాగార్జున రావు తన వాదనలు వినిపించారు.

# పోచంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : బుధవారం పోచంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ వేయడం జరిగింది. జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం గ్రామ గ్రామాలలో జెండా పండుగ చేసుకోవాలని పిలుపునివ్వడం జిల్లా ఉపాధ్యక్షులుగా పోలేని యాదన్న కొండమల్లేపల్లి ఇన్చార్జి ముఖ్య అతిథులుగా గుర్రంపోడు మండల ఇన్చార్జి మేడి సైదులు మాదిగ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు పోలేని శంకర్ ఉపాధ్యక్షుడు మహేందర్ ప్రధాన కార్యదర్శి పోలేని యాదాద్రి కోశాధికారి బొంగరాల వెంకన్న సలహాదారులు పోలేని ఉషయ కమిటీ సభ్యులు పోలేని నరసింహ బొంగరాల శ్రీను పోలేని శ్రీను పోలేని సత్తయ్య పోలేని యాదగిరి పోలేని కృష్ణయ్య భీమనపల్లి రామచంద్రం గాదపాక నాగరాజు, గ్రామ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరిగినది.

# మాదక ద్రవ్య నిషేధము బాలల సంరక్షణ చట్టాల పై న్యాయ విజ్ఞాన సదస్సు




మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రములోని తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనలతో మాదక ద్రవ్య నిషేధము, బాలల సంరక్షణ చట్టాలు జువైనల్ జస్టిస్ అంశాల పై సంస్థ కార్యదర్శి వి.మాధవిలత న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాల్యం ఒక అమూల్యమైనదని అన్నారు. పాఠాలు నేర్చుకునే వయస్సులో చెడు దారికి వెల్లవద్దని హాజరైన పిల్లలు, పెద్దలతో ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాలు వివిధ రూపాలుగా నేటి సంఘంలో వ్యాపారంలా సాగిపోతు చిన్నారులను, యువతను అందరిని నిర్వీర్యం చేస్తుందని, దీనిపై తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, సంఘ సేవా కర్తలు సంబంధిత అధికారులు బాధ్యతతో అరికట్టి రేపటి మానవ భవిష్యత్తును అనాగరికం చేయకుండ, మేలైన నాగరిక సమాజాన్ని రూపొందించాలని, యువత జాగరూకతతో ఉండాలని, మాదక ద్రవ్య చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని వీటిలో చిక్కుకుంటే శిక్షలు తప్పవని తెలిపారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రధానోపాద్యాయులకు తగు సూచనలు చేశారు. జిల్లా మానసిక వైద్య అధికారి డా ప్రీతిస్వరూప్ మాదక ద్రవ్యానికి అలవాటు అయితే మానవ ఆరోగ్యంపై పడే ప్రభావాన్ని, మానసిక స్థితిని వివరిస్తూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియచేశారు. సహాయక న్యాయ సహాయ న్యాయవాది ప్రకాష్ రెడ్డి నార్కోటిక్ చట్టం అట్టి నేరాలు చేసినచో వాటికి గల శిక్షలు అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. మోత్కూర్ పి. హెచ్. సి. వైద్య అధికారి డా. అమరావతి వివిధ అనారోగ్య కారణాలు తీసుకోవాల్సిన అంశాలపై వివరించారు. మోత్కూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సి.ఐ రవిచంద్రారెడ్డి ప్రధానోపాధ్యాయురాలు శారద, పి.ఎస్. ఐ. నోయల్ రాజ్, లీగల్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి కురిమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి



మోత్కూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య కోరారు. బుధవారం విద్యాశాఖ మండల అధికారి తీపిరెడ్డి గోపాల్ రెడ్డికి పాఠశాల పై ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం అందచేశారు. మోత్కూరులోని శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం ఎలాంటి ఫీజుల వివరాలు ప్రదర్శించకుండా ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలు ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ మొత్తం డబ్బులు తీసుకొని, పాఠశాల బయట అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు అక్రమ వసూళ్ళ పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో వారు వసూలు చేసే ఫీజుల వివరాలు, ఉపాధ్యాయుల విద్యార్హతలు తెలిపే నోటీసు బోర్డును ప్రదర్శించేటట్లు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో ప్రతినిధులు చేతరాశి వెంకన్న, జంగ నరేష్, పురుగుల గణేష్ తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయాలు అందచేత



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి లోని ఇందిరానగర్ కి చెందిన బుషిపాక వినోద్ అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబానికి పలువురు ఆర్థిక సహాయాలు అందచేశారు. మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి వినోద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వినోద్ కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. వినోద్ కుమార్తె చదువులకు అండగా ఉంటానన్నారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగి మందుల మహేష్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోక భిక్షం వినోద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కె బి ఆర్ ఫౌండేషన్ గ్రూప్ సభ్యులు అంకర్ల రమేష్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సహాయాలు అందజేయడంతో పాటు వినోద్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# నిద్రావస్థలో విద్యాశాఖ అధికారులు

మోత్కూర్, మేజర్ న్యూస్: విద్యాసంస్థల అనుమతి తీసుకున్నప్పుడు టెక్నో అనేది ప్రభుత్వం నిషేధించిన ప్రభుత్వాన్ని ధిక్కరించి టెక్నో కరికులం పేరుతో బ్యానర్లు వేసి ప్రజల్ని మోసం చేస్తున్న స్థానిక శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోకుండా అధికారులు నిద్రావస్థలో ఉంటూ చోద్యం చూస్తున్నారని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ అన్నారు. బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ అధికారులకు పరిపాలన తెలియదా, లేకుంటే చేతులు తడుపుకొని కూర్చున్నారా అని ప్రశ్నించారు. విద్యార్థులకు సంబంధించిన కనీస వసతులు లేవని, భద్రతకు సంబంధించిన అనుమతులు లేవని ఆరోపించారు. అధికారుల కనుసైగలో నడుస్తున్నటువంటి విద్యా వ్యాపారాన్ని ఎండ కడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లెబోయిన మహేష్, పట్టణ అధ్యక్షుడు కోమటి అనిల్ కుమార్, సాయి, అన్నెపు హరిబాబు, బాబా షరీఫ్, అన్నెపు రవి తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో ఉన్న ఇంటిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

- ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవినీతి రాజ్యం ఎలుతుంది
- ఇది ప్రజా పాలనా కాదు.. పేద ప్రజలను దోచుకొనే పాలనా
- పేద ప్రజలకు అన్యాయం జరిగితే సహించేది లేదు
- అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం, పాల్వాయి గ్రామంలో పర్యటించి ఇల్లు లేని పేద కుటుంబాలతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పాల్వాయి గ్రామానికి చెందిన సాయి అనే యువకుడు కేసీఆర్ సభకు వెళ్లాడని వచ్చిన ఇందిరమ్మ ఇల్లును కాంగ్రెస్ నాయకులు తీసివేయడం దారుణం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పేదలను పక్కనపెట్టి ఎమ్మెల్యే అనుచరులకే ఇందిరమ్మ ఇల్లులు. అర్హులైన పేదలు అధికారుల వద్దకు వెళ్లి లిస్ట్‌లో వచ్చిన ఇల్లు ఎలా తీసివేశారు అని అడిగితే మా చేతిలో ఏమి లేదు అని చేతులెత్తేయడంతో ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాని పరిస్థితి కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లను తప్పు దారి పట్టిస్తూ ఇళ్ల మంజూరు జాబితాలో అర్హులైన పేదవారిని తొలగించి వారికి అనుకూలమైన వారిని ఇండ్లు పెట్టిస్తున్నారన్నారు. ఇలా చేయడం ద్వారా నిజమైన పేదలు నష్టపోతున్నారు అని మడిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యేకు పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే గ్రామాలలోకి వచ్చి అర్హులైన పేదలను గుర్తించి వారికి ఇండ్లు వచ్చేలా చూడాలి. పేదలకు ఇండ్లు ఇవ్వకుండా చిల్లర చేష్టలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు, మాజీ వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ, మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య, మండల సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, కామాల రాములు, బైరీ బలరాం, నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్లు సల్వది నగేష్, మారం గోపాల్ రెడ్డి, షేక్ సిరాజు, మర్ల రమేష్, మారపాక వెంకటయ్య మారపాక పరమేష్, కొండ్రపల్లి గిరి, మాలే పర్వత రెడ్డి, టేకులపల్లి నరహరి, అందుగుల





సైదులు, లచ్చయ్య,సుందర్ పాల్, వనమల మహేందర్, దోటి గణేష్, కుందరపు యాదగిరి, ఆవుల కుమార్, చింత రెడ్డి రవీందర్ రెడ్డి, పంగ పరమేశ్, మేడి లింగయ్య, పోలపల్లి యాదయ్య, టోనీ, బొమ్మ ఆంజనేయులు, దోటి భూషాలు, దోటి రవి తదితరులు, పాల్గొన్నారు.

### విద్యార్థులు కష్టపడి చదివి

# పాఠశాలకి, తల్లిదండ్రులకు పేరు తేవాలి

మెరిట్ విద్యార్థి హర్షితకు ఘనంగా సన్మానం, అకాడమిక్ డైరెక్టర్ కాజా నవాజ్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకి, తల్లిదండ్రులకు పేరు తేవాలని మాల్ ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ కాజా నవాజ్ అన్నారు. 2024-2025 పదో తరగతి ఫలితాలలో స్కూల్ ఫస్ట్ ర్యాంక్‌తో పాటు, పాలిసెట్ లో మంచి ర్యాంకు సాధించిన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బుధవారం స్కూల్ అసెంబ్లీ టైంలో మెరిట్ విద్యార్థి పోల హర్షితను, శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంచిపెట్టారు. పాఠశాల అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు 2024-25 టెన్త్ క్లాస్ విద్యార్థి పోల హర్షితకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వీరేశం, అధ్యాపకులు, శంకర్, సత్యనారాయణ, పి.ఈ.టి రమేష్, లాల్ సింగ్, గిరి ప్రసాద్, శంకర్ ఐఐటి, అంజుమే, కల్పన, రాఘవేణి, విద్యార్థులు, పోల మణిదీప్, సిద్ధాంత్, సాయి తదితరులు ఉన్నారు.



# జిల్లా ఆగ్రో రైతు సేవ కేంద్రం కోశాధికారిగా మోడ్ నాగేష్

మెతె, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా ఆగ్రో సేవా కేంద్రాల నూతన కార్యవర్గం బుధవారం జరిగింది. మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామానికి చెందిన ఆగ్రో రైతు సేవ కేంద్రం డీలర్ మోడ్ నగేష్ కోశాధికారిగా ఎన్నుకోవడం జరిగింది. అగ్రో రైతు సేవ కేంద్రాల సమస్యల పై పోరాడుతానని సభలో చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారులు, కార్యనిర్వహణ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికులు ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలి





చిట్యాల, మేజర్‌న్యూస్ : కార్మికులు ఐక్యంగా ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో బుధవారం నాడు జరిగిన మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపల్ వర్కర్ల సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పెంచి, కార్మికులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సిఐటియు) యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోగా, అధ్యక్షులుగా ఏనుగు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రుద్రవరం నరసింహ, ఉపాధ్యక్షులుగా పులిగిల్ల పద్మ జడల నరసింహ, సహాయ కార్యదర్శిగా జిట్ట నరేష్, ఏర్పుల సైదులు కోశాధికారిగా రుద్రవరం మల్లేష్, సాంస్కృతిక కార్యదర్శిగా పాల దుర్గమ్మ, కార్యవర్గ సభ్యులుగా రాచమల్ల వెంకన్న, పాల లక్ష్మయ్య, చిత్రగంటి ప్రవీణ్, జనపాల జ్యోతి, పోకల ముత్తయ్య, బొడ్డు పాండు, గుండె దుర్గేష్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాకి అండాలు, శోభ, వరమ్మ, యమున, రామక్రిష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### అనుమతులు లేని చండూరు

# సిబిఎస్ఇ లిటిల్ ఫ్లవర్ స్కూల్ సీజ్

### విద్యార్థుల తల్లిదండ్రులు గమనించగలరు



చండూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కస్తాల ఎక్స్ ప్రక్కన నిర్వహిస్తున్న లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ సిబిఎస్ఇ స్కూల్ గత సంవత్సరం నుండి విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న సందర్భంగా పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించి అనంతరం సంబంధించిన అనుమతులు లేవని తేలిన అనంతరం పాఠశాలను మూసివేయనైనది. తల్లిదండ్రులకు తెలియజేయు విషయము అలాంటి పాఠశాలలో చదవడం వలన భవిష్యత్తులో మీ పిల్లలకు స్టడీ కండక్టర్ సర్టిఫికెట్, గాని టీసీలు గానీ పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొనడం జరిగింది. కాబట్టి ఇలాంటి అనుమతులు లేని పాఠశాలలో అడ్మిషన్స్ పొందవద్దని తెలియజేయునది. బుధవారం సిఎంఓ కె.రవీందర్, చండూరు మండల విద్యాధికారి వి.సుధాకర్ రెడ్డి పాఠశాలను సందర్శించి సీజ్ చేయడం జరిగిందని తెలుసా.

# విజయలక్ష్మి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వరనగర్‌కు చెందిన పంగనూరి విజయలక్ష్మి వైఫ్ ఆఫ్ పుల్లయ్య మొదటి వర్ధంతి వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరి. పుల్లయ్య, శ్రీనివాస్, నరేష్, జ్యోతి చంద్రయ్య, బంధువులు, శ్రేయోభిలాషులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వ్యాపారస్తులు, వ్యవసాయ కూరగాయల మార్కెట్ సభ్యులు తదితరులు ఉన్నారు.



# జగదీష్‌కు ఆర్థిక సహాయం చేసిన బీజేపీ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త ఈరమళ్ళ జగదీష్ తండ్రి చంద్రయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో చనిపోవడం జరిగింది. బుధవారం ఈ విషయం తెలుసుకున్న బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న, నిరుపేద కుటుంబం అయిన జగదీష్‌కి భరోసా ఇచ్చి, ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ, బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పున్న విష్ణు, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పొలిమేర నర్సింహా, కార్యదర్శి వరికుప్పల నర్సింహా, బూత్ అధ్యక్షుడు మోర ధనుంజయ పాల్గొన్నారు.

# 700 సర్వే నెంబర్లో పేదలకు పట్టాలు ఇవ్వాలి

## - రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ



**భువనగిరి జిల్లా బ్యూరో**

గత కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 2005లో 700 సర్వే నెంబర్లు 105 మందికి ఇండ్ల పట్టా సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. సిపిఐ ఎం పోరాట ఫలితంగా పట్టాలు పొందిన లబ్ధిదారులకు అదే స్థలంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. తెలంగాణ వస్తే నీళ నిధులు ఉద్యోగాలు ఇండ్లు వస్తాయని కోటి ఆశలతో తెలంగాణను గెలిపిస్తే 10 సంవత్సరాలలో నిరుపేద కుటుంబాలకు నిరాశ మిగిలింది తెలంగాణను నమ్మిన ప్రజలే ఓట్లతో బుద్ధి చెప్పి కాంగ్రెస్కు గెలిపించిన సంవత్సరంన్నర గడుస్తున్నా అరకూర నిధులు కేటాయిస్తూ ప్రజలు నిరాశతో ఉన్నారని ఎన్నికల ముందు 6 గ్యారంటీలు అమలు చేస్తా అని ప్రజలకు హామీ ఇచ్చి మొండి చేయి చూపించారు. ప్రజలు పోరాటాల ద్వారానే ఇంటి జాగాను ఇల్లు నిర్మించుకోవడంలో నిర్మించుకోవడం సాధ్యమైతుందని అన్నారు. గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మార్వో అధికారులు స్పందించి ఆ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఇప్పటికైనా అక్కడ భూమిని సదుచేసి పది లక్షల ఖర్చుతో ఇంటి నిర్మించాలని ఒక కాలనీగా నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యేను, అధికారులను కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య కల్లూరి నాగమణి కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య, బోడ శంకర్, నరాల నరసింహ, దాల్ యాదగిరి, వెంకటేశం, చంద్రశేఖర్, మాదాసు మంజుల, కళమ్మ, నాగమణి కృష్ణవేణి లబ్ధిదారులు పాల్గొన్నారు.


# నిరుపేదలకు సీఎం సహాయనిధి ఓవరం

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఓవరం లాంటిదని మాజీ సర్పంచ్ మాదగొని రాజేష్ గౌడ్ అన్నారు. మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యానికి గురై ఇటీవల ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహానిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పున్నమ్ లింగయ్యకి రూ.20,000, బొమ్మగోని వెంకన్న రూ.14,000లకు మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను బుదవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు సీఎం సహానిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాదగొని రాజేష్ గౌడ్



# సాగర్ సందర్శించిన ప్రముఖులు



నందికొండ, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ పర్యాటకేంద్రం నాగార్జునసాగారను బుధవారం పలువురు ప్రముఖులు సందర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి (సంఘటన మంత్రి) చంద్రశేఖర్ తివారి, బిజెపి నల్గొండ అధ్యక్షులు వర్షిత్ రెడ్డితో కలసి బుద్దవనం సందర్శించారు. ఈ సందర్బంగా బుద్ద పాదాలవద్ద వందనం సమర్పించిన అనంతరం బుద్ధచరిత వనం, మహాస్తూపం సందర్శించారు. మహాస్తూపం లోపల ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధవనం ప్రశాంత వాతావరణంలో నిర్మించడం తనను ఎంతగానో ఆకట్టుకుంది అన్నారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి కుటుంబ సభ్యులతో బుద్ధవనం, నాగార్జునకొండ, నాగార్జునసాగర్ డ్యామ్‌ను సందర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీకి హిస్టరీ విభాగానికి చెందిన విద్యార్థులు ప్రొఫెసర్ లావణ్య ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లోని నాగార్జునకొండ, బుద్ధవనాని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్, నాగార్జునకొండ, బుద్ధవనం చారిత్రక విశేషాలను వివరించారు.

# మానకొండూరు ఎమ్మెల్యేనీ కలిసిన సురిగి నరసింహ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను హైదరాబాద్ లోనీ చంపాపేటలో బుదవారం మునుగోడు కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్, హైకోర్టు అడ్వకేట్ కృష్ణయ్య లు ఉన్నారు.

# కస్తూర్బా మోడల్ స్కూల్ పాఠశాలను సందర్శించిన ఎంఈవో



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో ఉన్న కస్తూర్బా, మోడల్ స్కూల్ పాఠశాలను బుధవారం స్థానిక ఎంఈవో సుంకోజు భాస్కర్ సందర్శించి అనంతరం ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మోడల్ స్కూల్లో మంచి విద్యను అందిస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని అంతేకాకుండా రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీ పరిధిలో

# కార్పొరేట్ హెయిర్ సెలూన్ నిర్మించొద్దని నాయి బ్రాహ్మణుల ధర్నా

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ పరిధిలో కార్పొరేట్ హెయిర్ సెలూన్‌ని నిర్మిస్తున్నందుకు, హాలియాలో పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణులు ధర్నా నిర్వహించారు. సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ కార్పొరేటర్ సెలూన్ పెట్టడం వలన మా నాయి బ్రాహ్మణులకు ఇబ్బంది జరుగుతుందని, ఎన్నో సంవత్సరాలుగా నాయి బ్రాహ్మణ కులవృత్తిని నమ్ముకుని జీవనాన్ని కొనసాగిస్తున్నామని ఇపుడు కార్పొరేట్ హెయిర్ సెలూన్ నిర్మించడం వలన మా నాయి బ్రాహ్మణ కుటుంబాలు రోడ్డున పడతాయని వారు అన్నారు. హాలియా మున్సిపాలిటీ చిన్నది కావడం వలన ఇక్కడ కార్పొరేట్ హెయిర్ సెలూన్లకు అవకాశాలు కల్పించొద్దని ప్రభుత్వ అధికారులను ప్రజా ప్రతినిధులను, కార్పోరేషన్ యజమానులను, ఎంతగానో వేడుకున్నామని, సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు సురభి రాంబాబు నాగేల్ల నరేందర్ పేరూరు కోటయ్య సురభి నరేందర్ సురభి వెంకన్న, సురభి కృష్ణయ్య, కోటేష్, నాగరాజు షాపుల యజమానులు వర్కర్లు మండలంలోని నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులకు అందించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం



మునుగోడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను రాజకీయ జోక్యం లేకుండా, అర్హులైన లబ్ధిదారులకే మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను అధికార పార్టీ నాయకుల జోక్యంతో అర్హులైన లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందనీ ద్రాక్షలా మారాయని ఆరోపించారు.రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులన మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, శివర్ల వీరమల్లు, యాట యాదయ్య, పగడాల కాంతయ్య, కొంక రాజయ్య, దొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించి

# రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందాలి

*నల్గొండ జిల్లా బ్యూరో*





జిల్లా స్థాయి విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించి రాష్ట్రస్థాయి క్రీడలలో గెలుపొంది భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని అదనపు ఎస్పీ రమేష్ పిలుపు నిచ్చారు. 2025- 26 సంవత్సరానికి గాను తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతిలో ప్రవేశానికై మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలలో నిర్వహిస్తున్న విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24, 25న రెండు రోజులపాటు నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24న బాలికలకు, 25న బాలురకు ఎంపికలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కార్యక్ర మానికి అదనపు ఎస్పీ రమేష్ హాజరై మాట్లాడుతూ జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపికై మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ పోటీలలో సుమారు 20 మంది బాలికలు, మండల స్థాయి నుంచి ఎంపికైన 45 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సాట్స్ అబ్జర్వర్ గా రామకృష్ణ వ్యవహరించగా, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మహ్మద్ అక్బర్ అలీ, విద్య, తదితర శాఖల సిబ్బంది హాజరయ్యారు.

# నిత్య కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మ వారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9.45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 20,87,054.

# నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

## - మహిళ కడుపులో 6 కిలోల కణితి తొలగింపు

## - శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ల బృందాన్ని అభినందించిన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణకుమారి

*నల్గొండ జిల్లా బ్యూరో*



ఇటీవల నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ల బృందం బుధవారం మరో అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారని ఆసుపత్రి సూపర్డెంట్ అరుణకుమారి తెలిపారు. నల్గొండ జిల్లా పర్వేదుల గ్రామానికి చెందిన 60 సంవత్సరాల మహిళ గత రెండు సంవత్స రాలుగా కడుపు నొప్పితో బాధపడుతు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి వైద్యం నిమిత్తం వచ్చిందని ఆస్పత్రిలోని వైద్యులు ఆ మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమె కడుపులో కణతి ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. మహిళ కుటుంబ సభ్యుల సమ్మతితో బుధవారం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆ మహిళకు ఆపరేషన్ చేసి సుమారు 6 కిలోల బరువున్న 30ఐ30 సెంటిమీటర్లు కలిగిన కణతిని తొలగించారని చెప్పారు. ఈ అరుదైన శాస్త్ర చికిత్సలో సర్జన్ల బృందం డాక్టర్ శ్రీకాంత్ వర్మ, డాక్టర్ నిఖిత, డాక్టర్ వంశీ, డాక్టర్ దివ్య, అనస్తీషియా బృందం డాక్టర్ బద్రి నారాయణ, డాక్టర్ నవీన్, డాక్టర్ సుధా, డాక్టర్ గిరి, డాక్టర్ శ్వేతలు సుమారు నాలుగైదు గంటల పాటు శ్రమించి ఈ కణతిని తొలగించారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యంత అదునాతన వైద్య పరికరాలు, వైద్య సదుపాయాలు, డాక్టర్లు ఉన్నందున ఇలాంటి ఆపరేషన్లు నిర్వహించగలుగుతున్నామని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణకుమారి తెలిపారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసిన డాక్టర్ల బృందాన్ని ఆమె అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

## - మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆత్మకూర్ మండలం, సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చెంగోజు రామాచారి బుధవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్, రాజు ఆలేరు నియోజకవర్గ టిఆర్ఎస్వి నాతి మల్లికార్జున్ గౌడ్, మండల నాయకులు యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్ పంజాల రాజ గౌడ్, లోడి ప్రదీప్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు. పన్నాల వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, నాయకులు కొలను అంజిరెడ్డి, వల్లల రాములు, బత్తుల లక్ష్మీనారాయణ, మందుల పరశురాములు, శ్రీహరి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, భూత రాజు చంద్రయ్య, కొలను కృష్ణారెడ్డి, వాకిటి నర్సిరెడ్డి, మందుల బిక్షపతి, మందుల కిష్టయ్య, మందుల కృష్ణంరాజు, ముద్దుల రాజు, మందుల అనిల్ మందుల గణేష్, కొలను మల్లారెడ్డి, పన్నాల సిద్ధరంజన్, రెడ్డి బల్లెపు, బన్నీ దాసరి, సాయికుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెదజల్లే పద్దతుల ద్వారా వరి దిగుబడి పెరుగుతుంది



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః వరిలో డ్రమ్ సీడర్, వెదజల్లే పద్దతుల ద్వారా దిగుబడి పెరుగుతుందని భారతీయ వరి పరిశోధన స్థానం పంటల ఉత్పత్తి ప్రధానశాస్త్రవేత్త ఆర్.మహేంద్రకుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గడ్డిపలి కెవికెలో భారతీయ వరి పరిశోధన సంస్థ (ఐసిఎఆర్ ) రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ సిఎస్ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్దతి, వరిసాగు చేసే రైతులకు, వరిలో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారీపై శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మహేంద్రకుమార్ చీడల పీడల సమస్య, నీటి యజమాన్య పద్దతులు, కలుపు యజమాన్య పద్దతులను రైతులకు వివరించారు. కెవికె శాస్త్రవేత్తలు నరేష్ విత్తన ఎంపిక, అధిక దిగుబడినిచ్చే రకాల గురించి తెలిపారు. భారతీయ వరి పరిశోధన స్థానం మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ బజేంద్ర రాపిడి మీనీ సాయిల్ టె స్టింగ్ కిట్ ద్వారా భూసార పరీక్షలు ఏ విధంగా చేయాలో రైతులకు చూపించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కిరణ్, నరేష్, సుగంధి,సాయిప్రసాద్, సురేఖా, కవిరాజు, రైతులు అరవిందు,అంజయ్య,సైదులు,నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

# డ్రగ్ రహిత సూర్యాపేటగా మారుద్దాం : జిల్లా కలెక్టర్

## మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దు : జిల్లా ఎస్పీ




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : డ్రగ్ రహిత సూర్యాపేట లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత, విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం కలెక్టర్‌లోని సెల్ఫీ పాయింట్ వద్ద జిల్లా కలెక్టర్, ఎస్పీ ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడకుండా పోలీసు శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను పాడుచేసుకోవద్దని యువతకు సూచించారు. ఐ యామ్ యాంటీ డ్రగ్ సోల్జర్ అనే సెల్ఫీ పాయింట్ వద్ద ప్రతి అధికారులు, సిబ్బంది ఫోటోలు దిగి మాధ్యమాల ద్వారా యువతకు అవగాహన కలిగేలా పెట్టాలని, విస్తృత ప్రచారంలో అందరూ పాల్గొనాలని కోరారు. తేది.26.06.2025 ఉదయం జరగబోయే ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీకర హాస్పిటల్ ఆధ్వర్యంలో బారికేడ్లు అందజేత




బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలకేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌కు శ్రీకర హాస్పిటల్ ఇసిఐల్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ శ్రీశైలంకు 10 బారికేడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకర హాస్పిటల్ ఎండి డాక్టర్ అఖిల్ దాడి, వినయ్‌కుమార్, మార్కెటింగ్ మేనేజర్ ఉప్పల శ్యాంసుందర్‌రెడ్డి, మయూర్ మెడికల్ అడ్మిన్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ రాకెట్ అంతర్ రాష్ట్ర ముఠా ఆట కట్టించిన కోదాడ పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిను ముఠా గుట్టు రట్టు చేసినట్టు తెలిపారు. పట్టుబడిన ముఠా సభ్యులను విచారించగా పదిమందికి పైగా కిడ్నీలు మార్పిడిలు చేసినట్టు దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు. ముఠాలోని ఆరుగురిలో కడు పూరి తాతారావు, కొండం రమాదేవి, బొందిలి పృథ్వీరాజ్, కొడాలి బాబురావు, కందుకూరి విష్ణువర్ధన్ బాబు, మహమ్మద్ సర్దార్లను అరెస్టు చేశామని, మిగిలిన నలుగురు పరార్‌లో ఉన్నారని తెలిపారు. కిడ్నీ రాకెట్ కేసును అత్యంత చాక చక్యంగా విచారణ జరిపి నిందితులను పట్టుకున్న సీఐ శివశంకర్, ఎస్ఐ సుధీర్ కుమార్, సిసిఎస్‌సిఐ శివకుమార్ సిబ్బందిని డిఎస్పి శ్రీధర్ రెడ్డి అభినందించారు.

# మంత్రి, ఎమ్మెల్యేకి పీర్ల పండుగ ఆహ్వానప్రతిక అందచేత



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: హిందూ ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ పీర్ల పండుగ.కాగా పట్టణంలో ఈ నెల 26 నుండి జూలై 6వ తేదీ వరకు నిర్వహించనున్న పీర్ల పండుగ వేడుకల్లో ముజావర్లు షేక్ సైదా,షేక్ నాగుల్ మీరా, షేక్ మొయిన్, మీరాపాషాలు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిన కలసి పీర్ల పండుగ ఆహ్వానపత్రికను అందచేశారు. కార్యక్రమంలో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వల్లపుదాసు కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

# పేకాటాడుతున్న 8 మంది వ్యక్తుల అరెస్టు

## – నిందితుల వద్ద నుండి రూ.5200 నగదు, 4 సెల్‌ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యతిరాజపురంలోగ్రామంలోని మామిడి తోటలో పేకాటాడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ పరమేష్, పోలీస్ సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పేకాటాడుతున్న ప్రాంతానికి వెళ్లి 8 మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి రూ.5200ల నగదు, 4 సెల్‌ఫోన్‌లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడిన వారిలో గుగులోతు భానుప్రసాద్, భూక్యా సాయికుమార్, షేక్ షరీఫ్, పసుపులేటి గోపి, బానోతు బాబు నాయక్, బోడ రవి, కొర్ర చంద్రశేఖర్, ధరావత్ నాగరాజు సాధారణ కూలీలు, డ్రైవర్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వలన్నారు. పాఠశాలలలో, కాలేజీలలో విద్యార్థులచే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై పై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపీ లక్ష్మీనారాయణ, రెవిన్యూ డివిజనల్ అధికారికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, అటవీ శాఖ అధికారి పద్మజా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింగరావు, జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి సునంద సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకి మెరుగైన విద్య బోధించాలి..

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ దృష్టికి తీసుకరాగా వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. తదుపరి వంట చేస్తున్న సిబ్బందిని ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగగా వంట గది కావాలని తెలుపగా వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

***అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్..***

చర్చికంపౌండ్‌లో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి స్టాక్ రిజిష్టర్, హాజరు రిజిష్టర్ వివరాలు పరిశీలించారు. పాలు, గుడ్లు నాణ్యత పరిశీలించి ప్రతి రోజు పిల్లలకి నాణ్యమైన పోషకాహారం సమయం ప్రకారం అందించాలని సూచించారు. అనంతరం తహశీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలను సందర్శించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులు పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, తహశీల్దార్ కృష్ణయ్య, జడ్‌పిహెచ్‌ఎస్ హెడ్‌మాస్టర్ పద్మ, ఉపాధ్యాయులు, అధికారులు, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగలు బాబోయ్ దొంగలు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: వరుస దొంగతనాలతో అల్లాడిపోతున్నారు ప్రజలు. పట్టణంలో గత కొన్ని నెలలుగా వరుస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. నిఘా ఉండాల్సిన పోలీస్ వ్యవస్థ పర్యవేక్షణ జరుగుతున్నప్పటికి ఇండల్లో, దుకాణాల్లో దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. దొంగతనాలు జరగడానికి ఆర్థిక అవసరాలు అనేకం కావచ్చు. కానీ నిత్యం జరిగే దొంగతనాలు సామాన్య ప్రజలను సైతం ఎప్పుడు ఏ రకంగా దొంగతనాలు జరుగుతాయో అన్న భయాందోళనలో ఉన్నారు.పట్టణంలో ఇటీవల కాలంలో దొంగల ప్రభావం ఎక్కువ అయింది. బయటి ప్రాంతాల నుండి వచ్చే ప్రొఫెషనల్ దొంగలతో స్థానికంగా ఆర్థిక అవసరాలు అధికమవ్వడంతో నిత్యం మనకు కనిపించే ఎంత జాగ్రత్త ఉన్నా కనిపెట్టలేని వారితో పాటు పనీపాటు లేకుండా ఆవారా తిరుగుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడ్డ కొందరు యువకులు జలసాల కోసం దొంగతనాలను వారి అవసరాల కోసం వృత్తిగా మార్చుకున్న సందర్భాలు ఉన్న నేపథ్యంలో ఆవారాలపై కాస్త నిఘా లోపం తగ్గడంతో ఇలాంటి దొంగతనాలు నేరేడుచర్లతో పాటు అన్ని ప్రాంతాల్లో కనిపిస్తూ వస్తున్నాయి. ఇలాంటి ఘటన పట్టణ ంలోని జాన్‌పహడ్ రోడ్డులో మసీద్ ఎదురుగా జెపిఎస్ కూల్ డ్రింక్ పేరుతో ద శాబ్దాలుగా వ్యాపారం చేస్తున్న కందిబండ హరిప్రసాద్‌కు చెందిన దుకాణంలో వెనుకభాగం నుండి గోడ దూకి వచ్చిన దొంగలు కర్ర సహాయంతో గోడ దూకి వచ్చిన దొంగలు వెనుకవైపు ఉన్న తలుపును పగులకొట్టి బీరువా, కౌంటర్ టేబుల్ లాకర్లలో ఉంచిన సుమారు లక్ష రూపాయల నగదుతో పాటు ఐదు గ్రాముల ఉంగరం దొంగలించి వెళ్లినట్లు యజమాని హరిప్రసాద్ తెలిపారు. యజమానా యధావిధిగా ఉదయం 5:30 గంటలకు దుకాణం తె రిచి చూడగా క్యాష్ కౌంటర్ చిందరవందర్‌గా ఉండటంతో అనుమానం వచ్చి వెనుకభాగం వెళ్లగా వెనుక డోర్ పగులకొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు బీరు ఓపెన్ చేసి అందులో నగదుతో పాటు ఉంగరం దొంగలించి తిరిగి వెనుక నుంచి వెళ్లే క్రమంలో ఎత్తుగా ఉన్న గోడను చేరేందుకు దుకాణంలోని మంచం సహాయంతో వెనుకవైపు భాగానికి వెళ్లినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు క్లూస్ టీంతో వచ్చి ఆధారాలు సేకరించి వెళ్లారు. ఇట్టి విషయమై షాపు యజమాని ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇలా పట్టణంలో పలుచోట్ల జరుగుతున్న దొంగతనాలు పోలీసులకు సవాల్‌గా నిలుస్తున్న నేపథ్యంలో చెడు వ్యసనాలకు బానిసలైన యువత జల్సాలతో పట్టణంలో హల్చల్ చేస్తున్న వారి పట్ల కొంత నిఘా ఏర్పాటు చేస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకునే అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ

## – ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడి మృతి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహహాన్ని ఎదురుగా లారీ ఢికొడనటంతో ఒకరు మృతి చెందిన ఘటన బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద చోటు చేసుకుంది. నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండల కేంద్రానికి చెందిన వెలిదండి శివతన అత్తగారి ఊరు అయిన గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి తన మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా నేరేడుచర్ల పట్టణ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు రాగానే హుజూర్‌నగర్ వైపు నుండి వస్తున్న లారీ డ్రైవర్ లారీని అతివేగంగా అగ్రజాత్తగా నడిపి మోటార్ సైకిల్‌ను ఢీకొట్టంతో శివకు తీవ్రగాయాలు కాగా మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తరలిస్తుండగా చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య వెలిదండి రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థులకు చేతివ్రాత పుస్తకముల అందచేత

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : పట్టణంలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులకు లయన్స్ ఆధ్వర్యంలో కేతిరెడ్డి శ్రావణి దంపతుల సహకారంతో రూ.3 వేలు విలువగల తెలుగు,హిందీ,ఆంగ్లము చేతివ్రాత పుస్తకాలను అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు చేతివ్రాత పుస్తకాలు దోహదపడతాయి అన్నారు.చేతివ్రాత పుస్తకాలను శ్రావణి దంపతులు క్లబ్ ఆధ్వర్యంలో అందించడం అభినంద నీయమన్నారు.కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జిలకర్ర రామస్వామి, సైదిరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి,చిలకరాజు శ్రీణు, సరికొప్పుల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు వీరబాబు,సైదులు,జానకిరాములు, శౌరి, వెంకటేశ్వర రావు, నాగమణి, మాధవి,భానుమతి, జానయ్య,వెంకటరెడ్డి, జికోజి, బాలు, యాదగిరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు,లాల్‌సాహెబ్,సరస్వతీ పాల్గొన్నారు.

సూర్య



# అంగరంగ వైభవంగా శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం

**భువనగిరి జిల్లా బ్యూరో**

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధము ను బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంత నామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అమావాస్యని పురస్కరించుకొని శ్రీ సుదర్శన నరసింహ ఇష్టి హవనం అర్చక స్వాములు నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.



ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఎన్ఎస్పీ భూముల సర్వే పరిశీలించిన కలెక్టర్

హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలంలోని ఇబ్రహీంపేటలో ఎన్ఎస్పి భూముల సర్వే పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ్‌తో కలసి పరిశీలించారు. ఇబ్రహీంపేట గ్రామ శివారులో ఎన్ఎస్పీ కి చెందిన 16, 17, 68, 72, 482, 492 సర్వే నెంబర్లలో గల భూమి ఆక్రమణకు గురైనట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. సర్వే పనులను, రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట తహశీల్దార్ రఘు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, సర్వేయర్ పోకల విజయ్, రామనరసయ్య, సైదులు, ఎన్ఎస్పీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## పేకాటరాయుళ్ళ పై కేసు నమోదు నగదు స్వాధీనం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలం ఇప్పర్తి గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు పేకటాడుతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు మునుగోడు ఎస్సై తన సిబ్బందితో బుదవారం పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు, రెండు బైకులు, నగదు రూ. 1460/- రూపాయలు స్వాధీన పరచుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇరుగు రవి ఒక ప్రకటనలో తెలిపారు.

# యువతకే ఎక్కువ సీట్లు : కుంభం కీర్తి రెడ్డి



**భువనగిరి జిల్లా బ్యూరో**

యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక వంటిదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీల్ జావేద్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. స్థానిక సంకల్ప్ హోటల్లో నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటానికి దిశా నిర్దేశం చేస్తూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని యువజన కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు. యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి మాట్లాడుతూ కష్టపడిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకి అండగా ఉంటారని హామీ ఇస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంతవరకు యువతకి ఎక్కువ టికెట్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడం సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, యువజన కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ దుబ్బాక చంద్రిక, జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు చేగూరి బాలు, భువనగిరి మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, నాయకులు లకావత్ సురేష్, బొల్లెపల్లి జానకిరామ్ ఉన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్, గోడకొండ రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ శబరికొండ మణికంఠ స్వామి దేవాలయంలో బుధవారం సందర్భంగా అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయము అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పూజారి వైద్యుల ప్రవీణ్ శర్మ, అయ్యప్ప భక్తులు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల

# యాజమాన్యం ఫీజులలో రాయితీ కల్పించాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వసూలు చేసే ఫీజులలో ప్రత్యేక రాయితీ కల్పించాలని కోరుతూ టియుడబ్ల్యూ జే (ఐజేయు) ఆధ్వర్యంలో బుధవారం ఎమ్ఆర్సి కార్యాలయంలో ఎంఈఓ సైదా నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఫీజుల రాయితీ అంశం పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అలాగే పాఠశాలలలో పుస్తకాలు, స్టేషనరీ, ఇతర ఫీజులలో రాయితీ ఇచ్చేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల బయన్న మండల అధ్యక్షుడు మేండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఏళ్ల వెంకన్న, సభ్యులు జిట్ట మల్లేష్, అమరోజు వెంకన్న ఉన్నారు.

# పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నిడమనూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ముకుందాపురం పాఠశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ చేశారు. డిజిటల్ పాఠ్యాంశాలు, తరగతి గదులు, క్రీడా ప్రాంగణం తదితర అంశాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కనీస సౌకర్యాలు తప్పనిసరిగా అందించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మల్లెంపాటి, డీఈవో బిక్షపతి, తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, ఎస్ఐ ఉప్పు సురేష్, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.